ఒమిక్రాన్‌పై అవగాహన ర్యాలీ

ఏలూరు అర్బన్:రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఆర్.పేటలోని రెడ్ క్రాస్ కార్యాలయం నుంచి ఫైర్ స్టేషన్ వరకూ ఒమిక్రాన్ బిఎఫ్-7 కోవిడ్ వైరస్‌పై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. ప్రజలకు మాస్కులు పంచుతూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం కరోనా వైరస్ కొత్త వేరియెంట్లు పుట్టుకొస్తూనే ఉన్నాయని, ప్రస్తుతం ఒమిక్రాన్ ఉప వర్గమైన బిఎఫ్-7 కరోనా అమెరికా, చైనా వంటి దేశాల్లో విజృంభిస్తుందని, ప్రతి ఒక్కరూ కరోనా నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ ర్యాలీని నిర్వహించామని తెలిపారు. మాస్కులు ధరించడం, సామాజిక దూరాన్ని పాటించడం, శానిటైజర్‌తో చేతులను శుభ్రపరుచుకోవడం వంటి విషయాలపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ, డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కె.వరప్రసాదరావు, రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు టి.రామారావు, రేవూరి శివప్రసాద్, కడియాల కృష్ణారావు, బావిశెట్టి చిరంజీవిరావు పాల్గొన్నారు.

శ్రామికుల చర్చలకు వేదిక పోరుగడ్డ

2 నుంచి భీమవరంలో సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ
సదస్సులు, జాతాలు, వాల్‌రైటింగ్ ద్వారా విస్తృత ప్రచారం
2న భారీ ప్రదర్శన, బహిరంగ సభకు తరలిరానున్న అగ్రనేతలు
3, 4 తేదీల్లో ప్రతినిధుల సభలో కార్మిక, ఉద్యోగుల సమస్యలపై చర్చ
చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్న ఆహ్వాన సంఘం



ప్రజాశక్తి - భీమవరం

శ్రామిక పోరాటాల రథసారధి సిఐటియు రాష్ట్ర 16వ మహాసభ జనవరి 2, 3, 4 తేదీల్లో పోరాటాల పురిటిగడ్డ, రెండో బార్డోలిగా పేరొందిన భీమవరంలో ఘనంగా జరగనుంది. దీనికి సంబంధించి ఆహ్వాన సంఘం ఆధ్వర్యాన సుమారు నెల రోజులుగా విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా జనవరి 2న భీమవరంలో కార్మిక, ఉద్యోగుల భారీ ప్రదర్శన, బహిరంగ సభకు పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలతోపాటు పరిసర జిల్లాల కార్మికులు పెద్దసంఖ్యలో తరలిరానున్నారు. ఈ సభలో కేరళ న్యాయ, పరిశ్రమల శాఖామంత్రి పి.రాజీవ్, సిఐటియు జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కె.హేమలత, తపన్‌సేన్, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ఇళ్ల వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.నర్సింగరావు, ఎంఎ.గఫూర్, జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా భీమవరం పాత బస్టాండ్ నుంచి ప్రధాన వీధుల గుండా కొత్త బస్టాండ్ వరకూ ప్రదర్శన సాగనుంది. అనంతరం కేశవరావు హైస్కూల్ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరగనుంది.

మహాసభ నిర్వహణకు ఆహ్వాన సంఘం ఏర్పాటైన నాటి నుంచి చురుగ్గా ఏర్పాట్లు సాగాయి. ఒకపక్క ఏర్పాట్లు, మరోపక్క ప్రచారం రెండు జిల్లాల్లోనూ విస్తృతంగా సాగింది. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రపంచ ఆర్థిక మాంద్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు తదితర అంశాలపై భీమవరంలో రెండు సదస్సులు, తణుకు, తాడేపల్లిగూడెంలో ఒక్కోటి చొప్పున సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో కార్మిక నేతలతోపాటు ఆయా పట్టణాల్లోని ప్రముఖులు, వ్యాపార సంఘాల, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సైతం పాల్గొని మహాసభకు తమ సంఘీభావం ప్రకటించారు. కరపత్రాలు, వాల్‌పోస్టర్ల ద్వారా ప్రతీ గ్రామం, పట్టణాల్లో పెద్దఎత్తున ప్రచారం సాగింది. కార్మిక వాడల్లో గేటుమీటింగ్‌లు వంటివి నిర్వహించి మహాసభ నిర్వహణ గూర్చి కార్మికులకు నేతలు వివరించారు. వాల్‌రైటింగ్‌తోపాటు పట్టణంలో బ్యానర్లు, ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేసి తమదైన శైలిలో విస్తృత ప్రచారం సాగించారు. ఇక ఈ నెల 27, 28, 29 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా ప్రచార జాతాలు పర్యటించి రెండో తేదీన ప్రదర్శన, బహిరంగ సభ గూర్చి జనంలో విస్తృత ప్రచారం సాగించాయి. ఇక మహాసభ ప్రారంభానికి ముందు రోజు జనవరి ఒకటో తేదీన కార్మిక, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వాల విధానాల ఫలితం, కార్మిక, ఉద్యోగులు సంఘటితం కావాల్సిన ఆవశ్యకతపై కళారూపాలు ప్రదర్శించనున్నారు. దీంతోపాటు 2న ప్రదర్శన, బహిరంగ సభతోపాటు 3, 4 తేదీల్లో జరగనున్న ప్రతినిధుల సభకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రదర్శన, బహిరంగ సభలో వేలాది మంది వివిధ తరగతుల కార్మికులు, జనం పాల్గొనున్నారని ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ తెలిపారు. మహాసభ విశిష్టతపై అన్ని కార్మికవాడల్లో విస్తృత ప్రచారం నిర్వహించామని, దీనికి మంచి స్పందన లభించిందని తెలిపారు. పట్టణంలో అలంకరణ పనులు ప్రారంభమయ్యాయని, మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని రాయ్ చెప్పారు. సిఐటియు ఆవిర్భావించాక ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రాష్ట్ర మహాసభ నిర్వహించడం ఇదే తొలిసారని వివరించారు. ఈ అపూర్వఘట్టంలో ఉమ్మడి జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులంతా పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినదించాలని పిలుపునిచ్చారు.


ప్రతినిధుల సభా వేదిక ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న నేతలు

సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - టి.నరసాపురం

వచ్చేనెల 2, 3, 4 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, జిల్లా నాయకులు తుమ్మల సత్యనారాయణ పిలుపునిచ్చారు. టి.నరసాపురంలో గురువారం అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ సమావేశం యూనియన్ సెక్టార్ లీడర్ జాన్సీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్‌వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

ఉంగుటూరు : సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.విజయలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం స్కీమ్ వర్కర్స్ యూనియన్ల బృందం ఉంగుటూరు మండలంలో పర్యటించింది. అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజనం కార్మికులను ప్రత్యక్షంగా బృందం కలిసింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోశమ్మ మాట్లాడారు. మండలంలోని కైకరం, చేబ్రోలు, నారాయణపురం, ఉంగుటూరు, బాదంపూడి గ్రామాల్లో బృందం పర్యటించింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభ గోడపత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.వెంకట్రావు, ఆశా వర్కర్స్ యూనియన్ ఏలూరు నగర కార్యదర్శి సిహెచ్.దేవి, అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

భీమడోలు : సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు పిలుపునిచ్చారు. మహాసభ సన్నాహక చర్యల్లో భాగంగా గురువారం ఆయన భీమడోలు మండలంలో పర్యటించారు. పాతూరులోని రాష్ట్ర పౌర సరఫరాల గోదాము హమాలీ కార్మికుల యూనియన్ సభ్యులను కలిశారు. వారితో కలిసి సిఐటియు మహాసభ గురించి వివరిస్తూ .భీమడోలు లో మోటార్ సైకిల్ ర్యాలీ ని నిర్వహించారు కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగేశ్వరరావు, రాంబాబు పాల్గొన్నారు.

వికాసబాబు మృతికి కారకులను అరెస్టు చేయాలి

ఏలూరు:ఎస్‌సి సామాజిక తరగతికి చెందిన యువకుడు యాళ్ల వికాస బాబు మృతికారకులను అరెస్టు చేయాలని ఎస్‌సి, ఎస్‌టి కుల సంఘాల జెఎసి డిమాండ్ చేసింది. ఈ మేకు గురువారం జిల్లా పోలీస్ ఎస్‌పి రాహుల్‌దేవ్ శర్మను కలిసి వినతిపత్రం అందజేసింది. అనంతరం లేడీస్ క్లబ్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో జెఎసి ఛైర్మన్ చాగంటి సంజీవ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు, హత్య, అత్యాచారాలు అధికమయ్యాయన్నారు. కైకలూరు మండలం పల్లెవాడ శివారు చిన్న రామవరం గ్రామానికి చెందిన వికాసబాబుని నలుగురు కలిసి దారుణంగా కొట్టి హత్య చేశారని, కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి కో ఆర్డినేటర్ నేతల రమేష్‌బాబు, మృతుడి తండ్రి యాళ్ల రాజు, పాల్గొన్నారు.

అన్ని వసతులతో ఇంటర్ పరీక్షా కేంద్రం

ఉంగుటూరు:మార్చిలో జరిగే ఇంటర్ పరీక్షలకు నారాయణపురం మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అన్ని సౌకర్యాలున్నాయని ఇంటర్మీడియట్ ప్రాంతీయ తనిఖీ అధికారి (ఆర్ఐఒ) కె.చంద్రశేఖరబాబు తెలిపారు. గురువారం ఆయన నారాయణపురం కాలేజీని సందర్శించారు. 2023 మార్చి నుంచి జరగబోయే ఇంటర్ పరీక్షలకు సంబంధించి తరగతి గదుల లభ్యత పరిస్థితి, సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బివి.శ్రీనివాస్ తరగతి గదులను చూపించారు. నాడు-నేడులో ప్రస్తుతం జరుగుతున్న పనులను వివరించారు. థియరీ, ప్రాక్టికల్ పరీక్షలు ఇదే కాలేజీలో నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలున్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతితరగతి గదిలోనూ సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే పరీక్షలు సజావుగా నిర్వహించనున్నామన్నారు. ఈసారి ప్రశ్నాపత్రాలను ఆన్‌లైన్‌లోనే పరీక్షకు అరగంట ముందుగానే డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు ఇవ్వనున్నారు. ఆ మేరకు కావాల్సిన కంప్యూటర్లు, ప్రింటర్లు, స్టేషనరీ, నెట్ సౌకర్యాలపై సమాయత్తం కావాలని సూచించారు.

భగత్‌సింగ్ నగర్‌లో సమస్యలు పరిష్కరించాలి

జీలుగుమిల్లి :స్థానిక భగత్‌సింగ్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు ఎన్‌వి.అప్పారావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం, ఎలక్ట్రికల్ ఎడి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ కాలనీ ఏర్పడి నాలుగేళ్ల అయిందని, 50 కుటుంబాలు జీవిస్తున్నాయని, ఇప్పటికీ కొన్ని చోట్ల కరెంటు స్తంభాలు పైప్ లైన్లు వేయలేదని, సిమెంట్ రోడ్లు వేయలేదన్నారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సర్పంచి జగదాంబకు వినతిపత్రం సమర్పించారు.

రద్దు చేసిన వైద్యుల పోస్టులను పునరుద్ధరించాలి

ఏలూరు:జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రద్దు చేసిన 40 మంది వైద్యుల పోస్టులు పునరుద్ధరించాలని, మెడికల్ కాలేజీ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సత్వర వైద్యం అందించాలని ప్రజా ఆరోగ్య వేదిక కో కన్వీనర్ వివివిఎన్.ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం ఎన్ఆర్.పేటలోని సిఐటియు కార్యాలయంలో ప్రజారోగ్య వేదిక నాయకులు సిహెచ్.సీతయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఏలూరు జిల్లా ఆసుపత్రిని మెడికల్ కాలేజీగా మార్పు చేయడంతో, జిల్లా ఆస్పత్రిలో 40 స్పెషలిస్ట్ వైద్యుల పోస్టులు రద్దు చేసి, వైద్యులను వేరే ప్రాంతాలకు బదిలీ చేస్తున్నారన్నారు. మరోపక్క ఇంకా మెడికల్ కాలేజీ పూర్తి కాకపోవడంతో ప్రజలకు వైద్య సేవలు సత్వరం అందడం లేదని తెలిపారు. ఆసుపత్రికి వస్తున్న రోగులను చూసే వైద్యులు లేక విజయవాడ, గుంటూరు పంపిస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీ అనేది ఉన్న ఫళంగా పూర్తి కాదని, ఈ లోపు జిల్లా ఆసుపత్రి సేవలు రద్దు చేయడం మంచిది కాదన్నారు. అందులోనూ ఏలూరు నియోజకవర్గ జనాభా మూడు లక్షల 50 వేల పైబడి ఉందన్నారు. జిల్లా ఆసుపత్రికి ఏలూరు నుండి మాత్రమే కాకుండా జిల్లా అంతటా ప్రజలు వైద్యం కోసం వస్తారని, ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్య కోసం వచ్చే ప్రాంతంలో ఇలా వైద్య సేవలు తగ్గించడం సమంజసం కాదన్నారు. దీనిపై ఏలూరు, దెందులూరు శాసన సభ్యులకు, మెడికల్ కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేస్తామని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రజారోగ్య వేదిక నాయకులు ఆనంద్, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

తవిటయ్య కుటుంబానికి రూ.ఏడు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

నూజివీడు :జంగంగూడెంలో అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడిన కౌలురైతు తవిటయ్య కుటుంబ సభ్యులను గురువారం రైతు సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ మాట్లాడుతూ ఈ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. 30 ఏళ్ల క్రితం శ్రీకాకుళం నుండి వలస వచ్చి ఇక్కడ కూలి పని చేసుకుంటూ ఐదేళ్లుగా రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని జీవనం సాగిస్తున్నాడని, వ్యవసాయంలో నష్టాలు రావడంతో అప్పులపాలయ్యాడని తెలిపారు. దీంతో మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. తవిటయ్య కుటుంబానికి రూ.ఏడు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కోరారు. కుటుంబ సభ్యుల్లో చదువుకున్న ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేవారు. అనంతరం నూజివీడు సబ్ కలెక్టర్‌కు వినతిని అందించారు.

ఏకలవ్య గురుకులంలో తరగతులు ప్రారంభం

బుట్టాయగూడెం:మండలంలోని ఇప్పలపాడు సమీపంలో నిర్మించిన ఏకలవ్య గురుకుల విద్యాలయం భవనంలో 6, 7, 8, 9 తరగతులను ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు గురువారం ప్రారంభించారు. ఇప్పటి వరకూ ఏకలవ్య విద్యాలయాన్ని 2019 నుండి బొత్తప్పగూడెం గిరిజన సంక్షేమ పాఠశాల పాత భవనాల్లో తాత్కాలికంగా తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నూతనంగా నిర్మించిన ఏకలవ్య విద్యాలయంలోకి 240 మంది విద్యార్థులను తరలించారు. అకాడమిక్ బ్లాక్, బాలుర, బాలికల వసతి గృహాలు, వంటశాల, భోజనశాల, రెండు వార్డెన్ క్వార్టర్స్‌ను లాంఛనంగా ఎంఎల్‌ఎ ప్రారంభించారు. ఈ పాఠశాల నిర్మాణానికి సుమారు 19.74 ఎకరాల భూమిని కేటాయించి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా రూ.39 కోట్లు మంజూరు చేశారు. తొలివిడతగా మంజూరైన రూ.23 కోట్లతో ఈ భవనాలు పూర్తిచేశారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ పాఠశాల నిర్మాణానికి స్థలం దానం చేసిన బుద్ధుల ఉలయ్య అభినందనీయులన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రజాశక్తి పాత్ర ప్రశంసనీయం

క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంఎల్‌ఎ బాలరాజు

బుట్టాయగూడెం:ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ప్రజాశక్తి తనదైన శైలిలో పని చేస్తుందని పోలవరం శాసన సభ్యులు తెల్లం బాలరాజు అన్నా రు. ప్రజాశక్తి-2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల సమస్యలను ప్రజల దృష్టికి అధికారుల దృష్టికి, ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజాశక్తి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజాశక్తికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎఎంసి ఛైర్మన్ కరాటం సీతాదేవి, ఎంపిపి కారం శాంతి, జెడ్‌పిటిసి సభ్యులు మొడియం రామతులసి, మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీ, స్థానిక సర్పంచి తెల్లం వెంకాయమ్మ, ఎస్ఐ జయబాబు, ప్రజాశక్తి విలేకరి జి.మధుబాబు, కెవిపిఎస్ నాయకులు అందుగుల ఫ్రాన్సిస్, ఎంపిటిసిలు, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఏ

తడిఆరని కన్నీళ్లు..



ఆమె కన్నీరు కారుస్తోంది.. తనకు రక్షణ లేదంటూ ఎక్కెక్కి ఏడుస్తోంది.. మృగాళ్ల వికృత చేష్టలు, చూపుల నడుమ ఇమడలేకుంది.. ఒకపక్క అభివృద్ధిలో అద్భుతాలు సృష్టిస్తున్నాం.. సంప్రదాయాల్లో మనమే ఆదర్శం.. ప్రగతిలో పరుగులు పెడుతున్నాం అంటూ గొప్పలు చెప్పకుంటున్నాం. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటినా మహిళలకు రక్షణ లేని దౌర్భాగ్యస్థితిలో ఉన్నామంటే మన సమాజం ఎటువైపు పోతుందనేది అర్థం చేసుకోవచ్చు. మహిళలపై అత్యాచారాలు, వరకట్న వేధింపులు రోజురోజుకీ ఎక్కువవుతున్నాయి. ముక్కుపచ్చలారని పసి జీవితాలను మృగాళ్లు మొగ్గలోనే చిదిమేస్తున్నారు. మహిళల రక్షణ కోసం అంటూ ప్రభుత్వాలు చట్టాలు చేస్తూనే ఉన్నాయి. అయినా మహిళలపై వేధింపులు, హత్యలకు అడ్డుకట్ట పడడం లేదు.

ఏటా పెరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు

వరకట్న వేధింపులకు వివాహితలు బలి

చిన్నారులపై ఆగని అత్యాచారాలు

కాగితాలకే మహిళా చట్టాలు పరిమితం

ప్రజాశక్తి - డెస్క్

జిల్లాలో రోజూ ఏదోక మూలన అఘాయిత్యాలు, మహిళల పట్ల వేధింపులు సాగుతూనే ఉన్నాయి. ఆపదలో ఉన్న అబలల కేకలు అరణ్యరోదనగా మిగిలిపోతున్నాయి.. నిర్మానుష్య ప్రాంతాలకు లాక్కెళ్లి ఆటవికంగా దాడి చేసి అంతమొందించడం పరిపాటిగా మారింది. జిల్లాలో ఈ ఏడాది కూడా చోటుచేసుకున్న ఘటనలే దీనికి నిదర్శనం. దిశ, నిర్భయ ఘటనలతో తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకు పంపాలంటేనే భయపడుతున్నారు. తాజాగా పాఠశాలలకు వెళ్తున్న బాలికలపై ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులే అఘాయిత్యాలకు పాల్పడటం మరింత ఆందోళన కల్గిస్తోంది. ఈ సంవత్సరం ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో జరిగిన కొన్ని సంఘటనలు మీ ముందుకు..

రౌండప్ 2022

అత్యాచారాలు..

- జంగారెడ్డిగూడెంలో ఐదేళ్ల చిన్నారిపై కాకి శ్రీకాంత్ అత్యాచారం చేశాడు.
- మొగల్లు గ్రామానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన బండారు దివ్యతేజపై పలుమార్లు అత్యాచారం చేశాడు. యువతి ఫిర్యాదుమేరకు యువకుడిపై కేసు నమోదు చేశారు.
- ఏలూరులోని కతేపువీధికి చెందిన మహ్మద్ ఇర్ఫాన్ అలియాస్ రజాక్ నగరానికి చెందిన బాలికను ప్రేమ పేరుతో లోబర్చుకుని అత్యాచారం చేశాడు.

మండలంలోని మినిమించిలిపాడుకు చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన గొల్ల ఆనందకుమార్ అత్యాచారం చేశాడు.

- ఏలూరు పరిధిలోని గ్రామానికి చెందిన బాలికపై తండ్రి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.
- ఏలూరు నగరానికి చెందిన బాలికపై సమీపంలో ఉంటున్న రాజారత్నం అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

జంగారెడ్డిగూడెంకు చెందిన ఓ యువతి స్నానం చేస్తున్న ఫొటోలు తీసి ఆమెను బెదిరించి వినయ్‌కుమార్ అత్యాచారం చేశాడు.

- కైకలూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై శ్రీనివాస్ అత్యాచారానికి పాల్పడి ఆమెను గర్భవతిని చేశాడు.
- శృంగవృక్షం గ్రామానికి చెందిన బాలికపై వీరవాసరం మండలం అండలూరు గ్రామానికి చెందిన నల్లి దిలీప్‌కుమార్ అత్యాచారం చేశాడు. బాలిక ఫిర్యాదు మేరకు అతనిపై ఫోక్సో కేసు నమోదైంది.

25.5:ఆచంట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన ఆర్.అనిల్‌కుమార్ అత్యాచారం చేశాడు. అతనిపై ఫోక్సో కేసు నమోదైంది.

- పెదపాడు మండలంలోని ఇంటర్ చదువుతున్న యువతిపై అదే ప్రాంతానికి చెందిన వలదాసి చక్రవర్తి అత్యాచారానికి పాల్పడ్డాడు.
- దెందులూరు మండలం ఓ గ్రామంలో బాలికపై అదే గ్రామానికి చెందిన ఆంతోని రాజు అతాచారానికి పాల్పడ్డాడు. బాలిక నాయనమ్మ ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్టు చేశారు.
- టపాసులు ఇస్తామని చెప్పి మొగల్తూరు మండలంలోని ఓ బాలికపై సమీపంలో ఉంటున్న ఆకన శ్రీను అత్యాచారానికి పాల్పడ్డాడు.
- ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామానికి చెందిన దళిత మహిళపై అదే ప్రాంతానికి చెందిన వైసిపి నాయకుడు దత్తాడ అబ్రహం అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు.

ఆత్మహత్యలు..

★ఏలూరు నగరంలోని కానిస్టేబుల్ సంసుద్దీన్ భార్య రాదియా బసిరి భార్యా భర్తల మధ్య గొడవల నేపథ్యంలో మనస్తాపం చెంది ఉరేసుకుని మృతి చెందింది.

★యువకుల వేధింపులు తాళలేక ఏలూరులోని ఓ ప్రాంతానికి చెందిన యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

★తణుకులోని ఆపిల్ ఆసుపత్రికి అనుబంధంగాఉన్న నర్సింగ్ కళాశాలలో చదువుతున్న పూళ్ల గ్రామానికి చెందిన ఎం.షారోనుకుమారి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

★ భర్త, అత్తమామల వేధింపులు తాళలేక కొయ్యలగూడెం అశోక్‌నగర్‌కు చెందిన వివాహిత (వాలంటీర్) ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది.

★పురుగులు మందు తాగి వివాహిత కాతిన నాగమ్మ ఆత్మహత్య చేసుకుంది.

★భర్త రాఖేష్ వేధింపులు తాళలేక పెదపాడు మండలం వట్లూరు పంచాయతీ శౌరీపురానికి చెందిన పొన్నా తనూష ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

★ భర్త లక్ష్మీపతితో జరిగిన గొడవ కారణంగా జంగారెడ్డిగూడెంలోని డాంగేనగర్‌కు చెందిన వివాహిత రమాదేవి ఒంటిపై టిన్నర్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది.

హత్యలు..

- ఉండ్రాజవరం మండలం మర్రిపాలెంకు చెందిన అక్కిన అప్పమ్మను భర్త సుందరావ్రు గొంతు కోసి హతమార్చాడు.
- గణపవరం మండలం చినరామచంద్రాపురానికి చెందిన చిగురుకోట శ్రీను భార్య జ్యోతిపై అనుమానంతో కత్తితో గొంతు కోసి హత మార్చాడు.
- అత్యాచారయత్నాన్ని ప్రతిఘటించిన కాళ్ల మండలం పల్లెపాలెంకు చెందిన యువతి చిప్పాల కళ్యాణి హత్యకు గురైంది.
- తాడేపల్లిగూడెం మండలం పడాల గ్రామానికి చెందిన విప్పర్తి దైవ వరప్రసాద్ కోడలు మాలతిపై దాడి చేశాడు.
- కేసు ఉపసంహరించుకోకపోతే అంతు చూస్తానంటూ భార్య ధనలక్ష్మిపై, ఆమె తల్లిపై రాంబాబు దాడి చేశాడు.
- అనుమానంతో భీమవరం చక్కావారివీధికి చెందిన వివాహితపై భర్త రమేష్ బ్లేడుతో దాడి చేశాడు.
- ఆస్తి కోసం రోకలి బండతో నాయనమ్మను కొట్టిన మనవడు వంశీ. ఈ ఘటన ఏలూరు జిల్లా నూజివీడు మండలం పల్లెర్లమూడిలో జరిగింది. తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు జయమ్మ చికిత్స పొందుతూ మృతి చెందింది.
- ముదినేపల్లి మండలం పెదగొన్నూరు శివారు ఉప్పరగూడెంలో వడాలికి చెందిన వివాహిత త్రివేణిని భర్త శివశంకర్ గొంతు నులిమి హత్య చేశాడు.

వేధింపులు..

★వేలేరుపాడు మండలంలోని వసంతవాడ గ్రామానికి చెందిన ఎం.సింగరాజు అదే ప్రాంతానికి చెందిన గిరిజన యువతిని వేధించడంతో అతనిపై ఫొక్సో కేసు నమోదైంది.

★ఏలూరులోని ఓ ప్రాంతానికి చెందిన చిన్నారిపై సమీప బంధువు వాలంటీర్ మున్నుల శ్రావన్‌కుమార్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదుపై అతనిని పోలీసులు అరెస్టు చేశారు.

★ఏలూరు టూటౌన్ ప్రాంతానికి చెందిన ఇంటర్ చదువుతున్న బాలికను ప్రేమ పేరుతో ఓ యువకుడు వేధిస్తున్నాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు యువకుడిపై కేసు నమోదు చేశారు.

★ఉండి గ్రామానికి చెందిన వితంతువు స్నానం చేస్తుండగా అదే ప్రాంతానికి చెందిన యాదాల జాన్‌వెస్లీ, అతని స్నేహితుడు జార్జి సెల్‌ఫోన్‌తో చిత్రీకరించి బెదిరింపులకు పాలపడ్డారు. బాధితురాలి ఫిర్యాదుమేరకు వారిద్దరిపై కేసు నమోదైంది.

★ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బాలికపై లైంగిక వేధింపులకు ప్పాడిన ముగ్గురు బాలురుపై బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

★తణుకు మండలం పైడిపర్రుకు చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన కూరపాటి దిలీప్‌కుమార్ వేధించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అతడికి ఐదేళ్ల జైలు శిక్ష పడింది.

★అదనపు కట్నం కోసం నిడమర్రు మండలం మందలపర్రు గ్రామాని చెందిన బంగ లక్ష్మిని భర్త బంగ నాని, అత్తమామలు వేధింపులకు గురిచేయడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

నేరం.. శిక్ష..

1.ఉద్దేశపూర్వకంగా వేధించినా, అవమానించినా: ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల జైలు శిక్ష
2.అసభ్యకరంగా ప్రవర్తిస్తే : రెండు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాలు జైలు
3.బాలికపై అత్యాచారం. :7 నుంచి 10 సంవత్సరాలు
4.దౌర్జన్యం చేస్తే : మూడు సంవత్సరాలు జైలు శిక్ష
5.వ్యక్తిగత ఫొటోలు తీస్తే : 3 నుంచి 7 సంవత్సరాలు
6.లైంగికంగా వేధిస్తూ డిమాండ్ చేస్తే : ఒక సంవత్సరం శిక్ష
7.యాసిడ్, ఇతర దాడులు చేస్తే : 3 నుంచి 7 సంవత్సరాలు జైలు
8.వెంటపడి వేధిస్తే : 3 నుంచి ఏడేళుల జైలు

దోషులకు శిక్ష పడటమే లక్ష్యంగా ముందుకు

రాహుల్‌దేవ్‌శర్మ, ఏలూరు జిల్లా ఎస్‌పి



మహిళలపై అఘాయిత్యాలకు, దాడులకు పాల్పడే దోషులకు కఠిన శిక్ష పడటమే లక్ష్యంగా మా శాఖ ముందుకు సాగుతుంది. దిశా యాప్‌ను మహిళలు విస్తృతంగా వినియోగించేలా ప్రత్యేక కేంద్రీకరణతో ముందుకు సాగుతున్నాం. తద్వారా దిశా చట్టం ఫలితాలు బాధిత మహిళలకు దక్కేలా చర్యలు తీసుకుంటున్నాం. బాధిత మహిళ నుంచి సమాచారం అందగానే మూడు నుంచి ఐదు నిమిషాల్లో అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టడంతోపాటు ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేయడం, నేరస్తులు తప్పించుకోకుండా శిక్ష పడేలా చూడటమే మా ధ్యేయం.


యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ రాఘవన్

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - భీమడోలు

విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యాబోధన చేసి విద్యార్థులను అన్ని అంశాల్లో తీర్చిదిద్దాలని భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాఘవన్ కోరారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం 2023వ సంవత్సరపు ఐక్య ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ, జీవో ప్రతుల సంకలన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు జి.జి.రవికాంత్, ప్రధాన కార్యదర్శి బాలభాస్కర్, కార్యదర్శులు రమేష్, మోహన్‌రావు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - ఏలూరు

అమ్మడి హ్యాండ్ రైటింగ్, కాలిగ్రఫీ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి చేతిరాత పోటీలకు ధర్మాజీగూడెం హోలీ ట్రినిటీ స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థిని డి.యశశ్రీ, తంగెళ్లమూడి ఐసిఎస్ స్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థి కొనుకలతి అంజలి ఎంపికయ్యారు. విజయవాడకు చెందిన జాతీయస్థాయి కాలిగ్రఫీ చేతిరాత ప్రత్యేక నిపుణులు భువనచంద్ర వద్ద శిక్షణ తీసుకొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ రాజభవన్‌లో అభినందించారు. చేతిరాత ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించవచ్చని, చదువుతోపాటు అందంగా రాయడం ఒక కళ అని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయస్థాయి చేతిరాత ప్రత్యేక నిపుణులు పి.భువనచంద్రతో పాటు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కుమారుడు జివితేష్, కాకినాడ ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు కుమార్తె కురసాల సిరిశ్రేష్టను గవర్నర్ అభినందించారు.

కందుకూరు మృతులకు టిడిపి నివాళి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కందుకూరులో జరిగిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో ఎనిమిది మంది కార్యకర్తలు మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబాలకు టిడిపి అన్ని వేళల అండగా ఉంటుందని ఆ పార్టీ ఏలూరు నియోజకవర్గ కన్వీనర్ బడేటి చంటి అన్నారు. స్థానిక బడేటి క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కందుకూరులో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలను టిడిపి ఆదుకుంటుందన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారని తెలిపారు. అంతేకాకుండా వారి కుటుంబాలకు పరిహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చోడే వెంకటరత్నం పాల్గొన్నారు.

కైకలూరు రూరల్ : టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పర్యటనలో ఎనిమిది మంది కార్యకర్తలు మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ ఎంఎల్‌ఎ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని ఆటపాక పార్టీ కార్యాలయం వద్ద గురువారం కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. కందుకూరు సభలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రాజు, విజయలక్ష్మి, త్రినాధరావు, లక్ష్మీరాణి, రాజీ పాల్గొన్నారు.

నేడు సీజ్డ్ వాహనాల వేలం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 30వ తేదీ శుక్రవారం వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ ఎం.సాగర్ బాబు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 102 సెక్షన్ కేసులో సీజ్ చేసిన 17 ద్విచక్ర వాహనాలు, ఒక కారుకు తహశీల్దార్ సమక్షంలో వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు శుక్రవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగే వేలం పాటలో పాల్గొనాలని ఎస్‌ఐ తెలిపారు.

31న నూజివీడులో...

నూజివీడు : నూజివీడు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌లో వివిధ ప్రొహిబిషన్, ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడిన నాలుగు వాహనాలకు ఈ నెల 31వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9440736417, 8341654316, 9440902462 సంప్రదించాలని తెలిపారు.

నేరాలు - ఘోరాలు

రూ.45 లక్షల విలువైన గంజాయి పట్టివేత

నలుగురు అరెస్టు, లారీ స్వాధీనం

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

విశాఖపట్నం మన్యం నుంచి తమిళనాడు రాష్ట్రం కొడైకెనాల్ ప్రాంతానికి భారీ ఎత్తున రవాణా చేస్తున్న గంజాయిని ఏలూరు రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఏలూరు జాతీయ రహదారి ఆశ్రం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న లారీలోని వ్యక్తులను విచారించగా గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. సుమారు రూ.45 లక్షల విలువైన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని, నలుగురిని అరెస్టు చేశారు. ఈ మేరకు ఏలూరు రూరల్ సర్కిల్ స్టేషన్‌లో ఇన్‌ఛార్జి డిఎస్‌పి జివిఎస్.పైడేశ్వరరావు విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. విశాఖపట్నం జిల్లా చింతపల్లి ప్రాంతానికి చెందిన ధనుర్జి వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసి సుమారుగా 445 కిలోల గంజాయిని 15 బస్తాలను లారీలో లోడు చేసుకుని తమిళనాడు రాష్ట్రం కొడైకెనాల్‌కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఏలూరు జాతీయ రహదారిపై ఆశ్రం జంక్షన్ వద్ద ఏలూరు రూరల్ సిఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పెదపాడు ఎస్‌ఐ నాగబాబు సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా లారీలో గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించి నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 445 కిలోల గంజాయి, లారీ, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

పాము కాటుతో విద్యార్థి మృతి

ప్రజాశక్తి - కుక్కునూరు

పాము కాటుతో విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని బండారుగూడెంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పెదరావిగూడెం పంచాయతీలోని బండారుగూడెం వలస ఆదివాసీ గిరిజన గ్రామానికి చెందిన కారం కిరణ్ (15) చీరవల్లి ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. పాఠశాలలకు క్రిస్మస్ పండగ సెలవులు ఇవ్వడంతో స్వగ్రామమైన బండారుగూడెం వచ్చాడు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం తల్లితో కలిసి పొలం వెళ్తుండగా పాముకాటుకు గురయ్యాడు. కిరణ్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కుమారుని మృతితో తల్లిదండ్రులు భీమమ్మ, ఇరమయ్య కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతునికి ఒక తమ్ముడు, ఇద్దరు సోదరులు ఉన్నారు.

అంకన్నగూడెంలో వ్యక్తికి అస్వస్థత

జీలుగుమిల్లి : మండలంలోని అంకన్నగూడెం గ్రామానికి చెందిన పి.లక్ష్ముడు గురువారం మధ్యాహ్నం సమయంలో పొలంలో పని చేస్తుండగా పాము కాటుకు గురయ్యాడు. దీంతో అస్వస్థతకు గురైన అతడిని స్థానికులు, కుటుంబసభ్యులు రాచన్నగూడెం పిహెచ్‌సికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108లో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కోడిపందేల శిబిరంపై దాడి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని దర్భగూడెం పంచాయతీ చీమలవారిగూడెం శివారులో కోడిపందేల శిబిరంపై ఎస్‌ఐ వి.చంద్రశేఖర్ తన సిబ్బందితో గురువారం దాడి చేశారు. ఈ డాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రెండు కోడి పుంజులను, రూ.3800 నగదును స్వాధీనం చేసుకున్నారు. నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వి.చంద్రశేఖర్ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

కుళాయిల ద్వారా మురుగునీరు సరఫరా..!

మండవల్లిలో క్షీణించిన పారిశుధ్యం
రోడ్లు, వీధులు అధ్వానం
వ్యాధుల భయంతో గ్రామస్తులు ఆందోళన
పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - మండవల్లి

గ్రామస్తుల కనీస అవసరాలు తీర్చడంలో పంచాయతీ అధికారులు విఫలమవుతున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కుళాయిల ద్వారా దుర్వాసన వెదజల్లే పురుగులతో కూడిన మురుగునీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో వ్యాధులు ప్రబలుతాయని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. తాగునీరు, వాడుకునేందుకు సురక్షిత నీరు లేక నానా అవస్థలు పడుతున్నారు. మండలకేంద్రమైన మండవల్లిలో పారిశుధ్యం పూర్తిగా క్షీణించింది. వీధిలైట్లు డ్రైనేజీని సక్రమంగా నిర్వహిస్తూ రోడ్లు ఏర్పాటు తోపాటు స్వచ్ఛమైన తాగునీటిని పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అందించాల్సి ఉంది. అయితే ఇందులో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కావడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుండి బిసి కాలనీ వరకూ ఉన్న వ్యక్తిగత కుళాయిల ద్వారా కొంతమందికి దుర్వాసన వెదజల్లే మురుగునీరు వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 25 రోజులుగా కుళాయిల ద్వారా మురుగునీరు వస్తుందని, తాగడానికి, వాడుకోవడానికి నీరు లేక ఇబ్బంది పడుతున్నామని, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదని బాధితులు వాపోతున్నారు. అయితే ఖర్చులు తామే భరిస్తామని వేరే పైప్‌లైన్ ద్వారా నిరందించే చర్యలు తీసుకోవాలని బాధితులు కోరినప్పటికీ వేరే పైపులైన్ ద్వారా నిరందించడానికి ఓ వ్యక్తి ఒప్పుకోకపోవడం విస్మయం కలిగిస్తోంది. కొందరు బాధితులు 'మేము మండవల్లి వాసులం కాదా పంచాయతీలో మధ్యవర్తి ప్రమేయం ఏంటి' అంటూ ప్రశ్నిస్తున్నారు. మండవల్లిలో చెత్త ఎక్కడపడితే అక్కడ కుప్పలు కుప్పలుగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. దుర్వాసన వెదజల్లే మురుగునీరు గ్రామాల్లోని వీధుల్లో నిత్యం ప్రవహిస్తూనే ఉంటుందని, పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పంచాయతీ కుళాయిల ద్వారా మురుగునీటిని సరఫరా చేసే పరిస్థితి వచ్చిందని పలువురు విమర్శిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సమస్యలపై దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాస్‌ని వివరణ కోరగా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

మండవల్లిలో రోడ్డు వెంబడి పేరుకుపోయిన చెత్త

ఉపాధ్యాయ బదిలీలు యధావిధిగా నిర్వహించాలి

ప్రజాశక్తి - భీమడోలు

కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని ఉపాధ్యాయ బదిలీలు యధావిధిగా నిర్వహించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు పి.ఆంజనేయులు కోరారు. సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన భీమడోలు మండలంలో గురువారం పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కెవిపి.సుబ్బారావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ జిఒ 187, 90లలో అసంబద్ధంగా మార్గదర్శ కాలను సవరించాలని కోరారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సర్వీస్ పాయింట్లు కలపాలని, అడహక్ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను ఆయా స్థానాల్లో ఉంచాలన్న కోర్టు ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు పుల్లారావు, సుధాకర్ పాల్గొన్నారు.

జగదాంబ సేవలో బాపట్ల ఎంపీ సురేష్

జీలుగుమిల్లి : బాపట్ల పార్లమెంటరీ సభ్యులు నందిగం సురేష్ గురువారం కుక్కునూరులో హైందవ సభలో పాల్గొనడానికి వెళ్తూ మార్గమధ్యలో జీలుగుమిల్లి జాతీయ రహదారిపై కొంతసేపు ఆగారు. జగదాంబ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం పాటు పడతానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆచంట సత్యనారాయణ, టౌన్ ప్రెసిడెంట్ కక్కిరాల చక్రి, రాము, శ్రీను బోస్ పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపు సరికాదు

ప్రజాశక్తి - ఏలూరు

పింఛన్ల తొలగింపు ఆపాలని ఏలూరు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కె.రామాంజనేయులు డిమాండ్ చేశారు. పవర్‌పేట సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించిన నగర అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేస్తామని చెప్పి నేడు అనేక షరతులు, కండిషన్ల పేరుతో పింఛన్లు తొలగించడం సరికాదన్నారు. ఒక్క ఏలూరు లోనే 1560 మందికి పింఛన్లు తొలగిస్తామని నోటీసులు పంపారన్నారు. వీరిలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఉన్నారన్నారు. కోట్ల ఆస్తులు ఉన్న ఎంఎల్‌ఎ, ఎంపీలకు జీవితాంతం పింఛన్లు ఇస్తున్న ప్రభుత్వం పేదలు, బలహీన వర్గాలకు ఇవ్వలేదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల తొలగింపు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కట్టా సత్యనారాయణ, సీతయ్య, కిషోర్ పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు రోటరీ క్లబ్ సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న రోటరి క్లబ్ సభ్యులు

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన విలేకరి వైద్యానికి కొయ్యలగూడెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.15 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ నెల 24వ తేదీ రాత్రి నల్లజర్ల నుంచి కొయ్యలగూడెం వెళ్తున్న విలేకరి తప్పెట్ల శ్రీనివాస్ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయమైంది. శ్రీనివాస్‌ను స్థానికులు కొయ్యలగూడెం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం రాజమండ్రి ఆసుపత్రికి తరలించగా వైద్యులు తలకు శస్త్రచికిత్స చేశారు. దీంతో తోటి విలేకర్లు రోటరీ క్లబ్ దృష్టికి తీసుకెళ్లగా రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కొయ్యలగూడెం రోటరీ అధ్యక్షులు సిరివెళ్ల సుబ్రహ్మణ్యం, కార్యదర్శి సంకు కొండ మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విలేకరి తప్పెట్ల శ్రీనివాస్ క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. దాతలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మీడియా ప్రతినిధులు, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ముసునూరులో ట్యాబ్‌లు అందిస్తున్న ఎంఎల్‌ఎ అప్పారావు

ప్రజాశక్తి - ముసునూరు

ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ట్రిపుల్ ఐటి సీటు సాధించాలని నూజివీడు నియోజకవర్గ ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండల కేంద్రమైన ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిడిఒ జి.రాణి, ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు వరికూటి ప్రతాప్, ఎంపిపి రాపర్ల కృష్ణకుమారి సుబ్బారావు, కోటగిరి రాజానాయన, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి మండల అధ్యక్షులు ఎం.నాగవల్లేశ్వరరావు, తహశీల్దార్ దాసరి సుధ పాల్గొన్నారు.

చాట్రాయి : చాట్రాయి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ఎనిమిదో తరగతి విద్యార్థులకు మొత్తం 424 ట్యాబ్‌లను గురువారం ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ ఛైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, ఎంపిడిఒ ఎన్.మురళీమోహన్, తహశీల్దార్ సిహెచ్.విశ్వనాధరావు, ఎంపిపి లంక నిర్మల, గ్రామ సర్పంచి దామెర ఉష, ఎంపిటిసి సభ్యులు సంకు శివకుమారి, దామెర ప్రసాద్‌బాబు, డివైఇఒ సిరియా నాయక్, ఎంఇఒ డి.వెంకటేశ్వర్లు, ఇఒపిఆర్‌డి నాగరాజు పాల్గొన్నారు.

ముదినేపల్లి : మండలంలోని వడాలి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంఎల్‌ఎ డిఎన్‌ఆర్ ఆదేశాలు మేరకు గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ వడాలి వైసిపి నాయకులు మరీదు హనుమంతు, కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పల్లి శ్రీదేవి, స్కూల్ ఛైర్మన్ పల్లి ఉమామహేశ్వరి, భూలోకరెడ్డి స్కూల్ హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దెందులూరు : మండలంలోని కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు గురువారం ఎంఇఒ సిహెచ్.బుధవాస్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శర్మ, స్థానిక సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

నిర్వాసితులకు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ ఎలిజా

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్‌ఎ ఉన్నమట్ల ఎలిజా అన్నారు. మండలంలోని తాడువాయి పంచాయతీ చల్లావారిగూడెం గ్రామ పరిధిలో ఉన్న నిర్వాసిత కాలనీకి వచ్చిన వేలేరుపాడు మండలానికి చెందిన కటుకూరు, చిగురుమామిడి గ్రామాలకు చెందిన సుమారు 250 కుటుంబాలకు ఎంఎల్‌ఎ ఎలిజా గురువారం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వం త్యాగం చేశారన్నారు. నిర్వాసితులకు సహాయ, సహకారాలు అందించడంలో అధికారులు ఎక్కడా కూడా అలసత్వం వహించవద్దని చెప్పారు. ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వారికి అందించాల్సిన నష్ట పరిహారం విషయంలో ముఖ్యమంత్రిని కలిసి విన్నవిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జీ, వేలేరుపాడు ఎంపిపి వరలక్ష్మీదేవి, సర్పంచి సత్యవతి, వైసిపి యూత్ అధ్యక్షులు బద్దె ప్రేమ్‌కుమార్, నాయకులు బ్రహ్మం, విజయ్ బాబు, రమణ, కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెరుమాళ్ నరసింహారావు, సుధాకర్, బాలకృష్ణ, లక్ష్మణ్, రెవెన్యూ అధికారులు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్ మార్గం ప్రారంభం

ప్రజాశక్తి - ఉంగుటూరు

అండర్ పాస్ దారిలో నడుస్తున్న ఎంఎల్‌ఎ వాసుబాబు

చేబ్రోలు రైల్వే గేటు పక్కనుంచి అండర్ పాస్ రహదారి నిర్మాణానికి స్థానిక వైసిపి నాయకులు బూరుగుపల్లి ఆంజనేయులు సొంత నిధులతో సిమెంటు రోడ్డు నిర్మించడం ఆదర్శనీయమని ఉంగుటూరు ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు అన్నారు. అండర్ పాస్ దారిని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేబ్రోలు రైల్వే గేటు వేసినప్పుడు వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందన్నారు. చేబ్రోలు, నారాయణపురం తదితర గ్రామస్తులకు ఇక నుంచి గేటు వేసినా ఇబ్బందులు లేకుండా అండర్ పాస్ ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రజా ప్రయోజనకరమైన అభివృద్ధి పనులను ఆంజనేయులు తన ఖర్చులతో నిర్మించడం సాహసోపేతమైన చర్యగా వాహనదారులు, పరిసర గ్రామస్తులు అభినందించారు. అనంతరం బూరుగుపల్లి ఆంజనేయులను ఎంఎల్‌ఎ సత్కరించారు.

ఘనంగా ప్రపంచ మాదిగ దినోత్సవం

ప్రజాశక్తి - కుక్కునూరు

ప్రపంచ ఐదో మాదిగ దినోత్సవాన్ని మండలంలోని గణపవరం గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఫర్మ్ ఇంటర్నేషనల్ ఫోరం ఫర్ ఇంటిరజ్వల్ ప్రెసిడెంట్ గడ్డం బాపిరాజు దళిత సంఘం వ్యవస్థాపకులు ముద్ద పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ లీడ్ క్యాప్ ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి ఏజెన్సీ మండలాల్లో నివసిస్తున్న మాదిగ ప్రజలు అనేక రకాలుగా అభివృద్ధికి దూరంగా ఉంటున్నారన్నారు. మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న మాదిగలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారన్నారు. ఏజెన్సీలో మాత్రం తరతరాల నుంచి సాగు చేసుకుంటున్న భూమికి కూడా హక్కు పత్రాన్ని పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారందరికీ తమ వంతు న్యాయం చేస్తామని చెప్పారు. తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ఏజెన్సీలోని దళితులకు సరైన రిజర్వేషన్లు అందడం లేదని, వారికి ప్రత్యేకమైన కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగులకు, వ్యవసాయ రైతులకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరత్నం, వైస్ ఎంపిపి రామచంద్రరావు, సినీ డైరెక్టర్ ప్రేమ్‌రాజ్, దళిత సంఘం మండల కన్వీనర్ ఈశ్వరయ్య, దళిత సంఘం జిల్లా కార్యదర్శి రవిబాబు, రాంబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE COURT, BHIMAVARAM

O.S.No.7/2016

Plaintiffs : Bikkina Sekhar

And

Defendants: Sabbavarapu Bala Sesha Ratna Kumari, W/o.Late Uma Maheswara Rao, D.No.4-61, Near Sowbhagya Lakshmi temple, H/o.Head Post Maste, Sathrampadu ,Eluru, W.G.Dist.
2.Sabbavarapu Gopi Krishna, S/o.Late uma maheswararao, D.No.4-61, Near Sowbhagya lakshmi temple, H/o.Head post Master, Sathampadu, Eluru, W.G.Dist.
3.Sabbavarapu Mohan Sai Krishna, S/o.Late Uma maheswararao, D.No.4-61, Near Sowbhagya lakshmi temple, H/o.Heas post master, Sathrampadu, Eluru, W.G.Dist.

పై నెంబరు దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం దావా సమన్లు మీ అడ్రస్‌కు అనేక పర్యాయములు కోర్టు ద్వారాను రిజిస్ట్రర్ పోస్ట్ ద్వారాను పంపించినను వాటిని మీరు అందుకొని యుండుట లేదు. అందు వలన మీరు ది.3-1-2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు స్వయంగా కాని, మీ ప్లీడరు గారి ద్వారా కాని హాజరు అయ్యి పైకోర్టు వారి ఎదుట మీ ఆక్షేపణలు తెలియపరుచుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షంలో సదరు దావాను తీర్మానించబడునని యిందు మూలంగా మీకు తెలియచేయటమైనది.

భీమవరం — **పి.రాజారావు**
28-12-2022 — వాది తరపు అడ్వకేట్, భీమవరం.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఒ.ఎస్.నెం.114/2021

బిట్వీన్:
వాది: వేగేశ్న జగన్నాధ రాజు
మరియు
ప్రతివాది: అన్నంరెడ్డి వెంకటలక్ష్మి
టు
అన్నంరెడ్డి వెంకటలక్ష్మి, తండ్రి : వెంకటరెడ్డి, తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, ప.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్లు పంపగా సదరు ప్రతివాది దావా సంగతులు తెలిసియుండి సమన్లు తీసుకొనకుండా evade చేయుచున్నందున Substitited Service ద్వారా అమలు జరుపుటకు గాను ది.20-01-2023కి శ్రీకోర్టు వారు వాయిదా వేసినారు. కావున మీరు సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టుల హాజరై ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనిఎడల మీ పరోక్షమందు పై నెంబరులో దావా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

బి.వి.ఎస్.ఆర్.కె.మనోహర్,
తోట జగదీష్ కుమార్,
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.
తేదీ: 29-12-22 సెల్: 9441054463, 8096026627

డాక్యుమెంటు పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం పట్టణం, ప్రస్తుతం 19వ వార్డు, భాగ్యలక్ష్మీపేట, మారుతీ స్వామి టెంపుల్, మండపల్లి అప్పారావు (లేటు) నా భర్త ఒరిజినల్ స్థలం డాక్యుమెంటు పోయినవి. డాక్యుమెంటు నెం.2410/2011 గల దస్తావేజు మూడు నెలల క్రితం ఇల్లు మారుతుండగా పోయినది. నా ఒరిజినల్ డాక్యుమెంటు దొరికిన వారు టౌను పోలీసు స్టేషనులో గాని, ఈ క్రింది నా అడ్రసుకు గాని అందించగలరు.

మండపల్లి సునీత
సెల్: 9381029586

ప్రకటన

ఏలూరు జిల్లా, మండవల్లి మండల, కొవ్వాడలంక గ్రామ కాపురస్తులైన బలే వెంకటేశ్వర గారి కుమారుడు బలే రఘురాం అను నాక్లయింట్ నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ గాని మరియు వారి స్థానీయులు గాని ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పొలం డాక్యుమెంట్ నెంబర్ 4937/2022 తేది.06.10.2022, య.2-00 ట్లు, డాక్యుమెంట్ నెంబర్ 5363/2010, తేదీ 14-07-2010 య.2-06 1/3 సెంట్లు భూమిని ముంగర ఉమా దేవి, ముంగర అన్నపూర్ణమ్మ అనువార్ల వద్ద నుండి కొనుగోలు చేయుటకు సిద్ధముగా వున్నారు. సదరు డాక్యుమెంట్ నెంబర్ 5363/2010 మరియు సదరు డాక్యుమెంట్‌కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్స్ 1.2938/2010 మరియు 2.3839/1982 మరియు పైన ఉదహరించిన సదరు డాక్యుమెంట్ నెంబర్ 4937/2022కి సంబంధించిన లింక్ డాకుమెంట్స్ 1.2101/2006, 2.1004/1976 అన్నియు పోయినవి. మరియు వాటికి సంబంధించిన పట్టాదార్ పాసుబుక్స్ మరియు టైటిల్ డీడ్స్ కూడా పోయినవి. సదరు డాకుమెంట్స్ అన్నియు ది.18-12-2022 పత్తేబాద రైతు మార్కెట్ వద్ద పోయినవి. వెతికినను దొరకలేదు. సదరు ఆస్తులపై ఏ విధమైన తనఖాలు, కోర్ట్ దావాలు, జప్తులు ఉన్న యెడల నాకు గాని నాక్లయింట్‌కు గాని ఈ రోజు నుండి 7 రోజుల లోపు తెలియజేయగలరు. గడువు తరువాతి వచ్చిన క్లయింలు నా క్లయింట్ ను బైండ్ ఓవర్ చేయజాలవు.

షెడ్యూల్ ఆస్తి: ఐటమ్ నెంబర్: 1 డాక్యుమెంట్ నెంబర్ 4937/2022: ఏలూరు జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రరు వారి ఏరియాలోని, ఏలూరు మండలం, పైడి చింతపాడు గ్రామ పంచాయతీ ఏరియాలోని పైడి చింతపాడు తాలూకు నా స్వార్జితం బాపతు ఆస్తి అనగా ది.06-03-2006 వ సం॥రం తేదిన చమళ్ళమూడి ఇస్మాయిల్ గారి నుండి క్రియం పొంది శ్రీఏలూరు రిజిస్ట్రరు వారి ఆఫీసులో 1వ పుస్తకం, ద.నెం.01/2006రుగా రిజిస్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా నాకు రాబడి తదాది నాటి నుండి నేటి వరకు నా సంపూర్ణ స్వాధీన అనుభవ హక్కు భుక్తములో గల పైడి చింతపాడు గ్రామం తాలూకా జిరాయితీ పల్లం రి.స.నెం.111రులోని య.5-72 సెంట్లులో నా తాలూకా య.2-00 సెంట్లు (లేక) చ.హె.0-809 సెంట్లు చేపల చెరువు భూమికి హద్దులు :
తూర్పు: పంటకాలువ, పడమర: ముంగర జగపతిరావు గారి చేపల చెరువు భూమి, ఉత్తరం: ముంగర మహంకాళిరావు గారి చేపల చెరువు భూమి, దక్షిణం : మోరు చిన్నోడు, మోరు సత్యనారాయణ గార్ల చేపల చెరువు భూమి

ఐటమ్ నెంబర్:2 డాక్యుమెంట్ నెంబర్: 5363/2010
షెడ్యూల్ క్రయాస్తి వివరం: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు సబ రిజిస్ట్రరు వారి కార్యాలయ పరిధిలోని పైడి చింతపాడు పంచాయతీ పైడి చింతపాడు గ్రామంలో మీకు నేను విక్రయించిన ఆస్తి వివరం: ఆర్.యస్.నెం.107 రులోని య.1-68 సెంట్లు, ఆర్.యస్.నెం.109/1రులోని య.0-38 సెంట్లు వెరశి య.2-06 1/3 సెంట్లు అనగా 0-833 హెక్టార్లు
ఏక ప్రతి జిరాయితీ పల్లం చేపల చెరువు భూమికి హద్దులు :
తూర్పు: మోరు రాజగోపాలరావు గారి భూమి
దక్షిణం: ముంగర జగపతి గారి భూమి
పడమర: ముంగర ప్రసాదరావు గారి భూమి
ఉత్తరం: పంట బోదె
యీ హద్దుల మధ్య గల య.2-06 1/3 సెంట్లు జిరాయితీ పల్లం చేపల చెరువు భూమి.

కె.వి.పి.మాధవరావు
అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్,
అడ్వకేట్ అండ్ నోటరీ. సెల్: 9440111033

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.ఎస్.నెం.25/2019 ఇన్ ఓ.ఎస్.నెం.265/2015

బిట్వీన్:
శ్రీ కోట రాంబాబు ...డి.హెచ్.ఆర్
మరియు
శ్రీ దగ్గు పవన్ రాజా హేమంత్ కుమార్ ...జె.డి.ఆర్

పై నెంబరులో డి.హెచ్.ఆర్‌కి ఈ జె.డి.ఆర్. ఇవ్వవలసిన డిక్రీ బాకీకి గాను ఈ జె.డి.ఆర్ తాలూకా ఈ దిగువ షెడ్యూల్ దాఖలాస్థిని పైకోర్టు వారి ఎదుట ది.23.01.2023వ తేదీన ఉదయం గం.10.30 ని॥ల లగాయితు వేలం వేయుదురు. కావలసిన వారు హాజరయ్యి పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

West Godavari District, Tadepalligudem Sub-Registry, Tadepalligudem Municipality, Gayatri Gudi Area, Election 1st Ward, Door.No.4-158-12, Plot No.80, Two portioned RCC Building in an Extent of 110 sq. yards is bouded by:
East: Sites of plot Nos.81,82
South:Site of plot No.79
West: Municipal Road
North: Municipal Road
With in the fallowing boundaries an extent of 110 sq. yards and two portioned RCC Building therein bearing Door.No.4-158-12 with all fixtures etc., with all easementary rights etc.
DHR Value Rs.7,00,000/-
Amina Value Rs.18,00,000/-

తాడేపల్లిగూడెం — **జి.వి.ద్వారకానాధ్**
తేదీ: 29-12-22 — న్యాయవాది,తాడేపల్లిగూడెం.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

భీమవరం బ్రాంచ్, జువ్వలపాలెం రోడ్డు, భీమవరం - 534202.
ఫోన్ : 08816-222540, ఇ-మెయిల్ : iob1091@iob.in

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూలు 8(6)/ రూలు 9(1) నిబంధనల ప్రకారం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిల ను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, సెక్షన్ 13(2) ప్రకారం స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది, ఎలా ఉన్నది అలా ప్రాతిపదికన"** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు ఇ-వేలం" ద్వారా ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. వెబ్ పోర్టల్ **https://iob.auctiontiger.net** లో అందించబడిన ఇ-వేలం ప్లాట్ ఫామ్ ద్వారా దిగువ సంతకం చేసిన వారి ద్వారా విక్రయం జరుగుతుంది.

1. ఋణగ్రహీత/ తనఖాదారు యొక్క పేరు మరియు చిరునామా : శ్రీ సాధనాల రాధాకృష్ణ, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.1-125, వారాటితిప్ప కాలనీ, ముత్యాలపల్లి (పోస్ట్), మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా ...... **ఋణగ్రహీత**
శ్రీ సాధనాల సత్యనారాయణ, తండ్రి : యస్. వెంకట్రామయ్య, డి.నెం.1-125, వారాటితిప్ప కాలనీ, ముత్యాలపల్లి (పోస్ట్), మొగల్తూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా ...... **హామీదారు/తనఖాదారు**
ఎన్‌పిఏ తేదీ : 31.03.2018 **డిమాండ్ నోటీసు తేదీ : 24.04.2018**
డిమాండ్ నోటీసులో క్లెయిమ్ చేయబడిన బకాయి మొత్తం : తేది.28.02.2018 నాటికి రూ.19,31,392/- (అక్షరాలా పంతొమ్మిది లక్షల ముప్పై ఒక్క వేల మూడు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) భవిష్యత్తులో జమకూడు వడ్డీ మరియు ఖర్చులతో కలిపి కట్టవలెను.
స్వాధీనత నోటీసు తేది : 12.07.2018
స్వాధీనత నోటీసులో క్లెయిమ్ చేయబడిన బకాయి మొత్తం : తేది.12.07.2018 నాటికి రూ.20,27,996/- (అక్షరాలా ఇరవై లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే) భవిష్యత్తులో జమకూడు వడ్డీ మరియు ఖర్చులతో కలిపి కట్టవలెను.
*స్థానిక ప్రభుత్వ బకాయిలు (ఆస్తి పన్ను, నీటి పన్ను, విద్యుత్ బిల్లులు మొ॥నవి) : తెలియదు

తనఖావుంచిన ఆస్తుల వివరములు

ఆస్తి నెం.1 : (శ్రీ సాధనాల సత్యనారాయణ పేరున గల ఆస్తి)
(భీమవరం యస్ఆర్ఓలో తేది.06.01.2010 నాటి సెటిల్‌మెంట్ దస్తావేజు నెం.29/2010 క్రింద) పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మోడి గ్రామపంచాయతీ ఏరియా, ముత్యాలపల్లి గ్రామం పాత ఆర్ యస్ నెం.94/3, క్రొత్త ఆర్ యస్ నెం.94/3బి వద్దగల 484 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి మరియు అందులో నిర్మితమైన రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి **హద్దులు : ఉత్తరం :** బండి దారి మరియు బండి దారి దాటి బొక్కా వెంకన్న భూమి, **దక్షిణం :** సాధనాల తాతయ్య యొక్క భూమి, **తూర్పు :** సాధనాల లక్ష్మీ నరసింహ స్వామి యొక్క భూమి, **పడమర :** రోడ్డు.

ఇ-వేలం తేది మరియు సమయం	**తేది.18.01.2023న ఉదయం 11 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు ప్రతి 10 ని.ల పొడిగింపుతో విక్రయం పూర్తయ్యేవరకు**
రిజర్వు ధర	**రూ.26,70,000/- (అక్షరాల ఇరవై లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)**
ధరావత్తు సొమ్ము	**రూ.2,67,000/- (అక్షరాల రెండు లక్షల అరవై ఏడు రూపాయలు మాత్రమే)**
ఇయమ్‌డి రెమిటెన్స్	EFT / NEFT / RTGS ద్వారా **ఈ-ఆక్షన్ సర్ఫేసీ కరెంట్ అకౌంట్ నెం.109102000002222,** ఐఎఫ్‌యస్‌సి కోడ్ IOBA0001091, favouring **శ్రీ సాధనాల రాధా కృష్ణ** పేరున డిపాజిట్ చేయగలరు. బ్రాంచ్ చిరునామా : డి.నెం.2-1-39, రామ్స్ ప్లాజా, జెపి రోడ్డు, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా,
బిడ్ పెంపుదల	**రూ.50,000/-**
ఆస్తి తనిఖీ	**తేది.02.01.2023న (ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు) నుండి ప్రారంభం**
ఇయమ్‌డి తో బిడ్ కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు తేది	**తేది.02.01.2023 ఉదయం 10 గం.ల నుండి ప్రారంభం**
ఇయమ్‌డితో బిడ్ కోసం ఆన్‌లైన్ ధరఖాస్తు సమర్పించడానికి చివరి తేది	**తేది.17.01.2023**
ఎన్‌కంబ్రెన్స్ ఏమైనా ఉన్నచో	**లేదు**
*స్థానిక ప్రభుత్వ బకాయిలు (ఆస్తి పన్ను, నీటి పన్ను, విద్యుత్ బిల్లులు మొ॥నవి)	**తెలియదు**

చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.
నియమ నిబంధనల కొరకు దయచేసి చూడండి : ***https://iob.auctiontiger.net***
(ఇ-వేలం యొక్క సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్ పోర్టల్)

ప్రదేశం : భీమవరం — సం/- అధీకృత అధికారి
తేది : 29-12-2022 — ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్